www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 2 ఆగస్టు 2023
5
తిరుపతి

ఘనంగా గల్లా అరుణకుమారి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - రేణిగుంట:

తిరుపతి కరకంబాడిలోని తన స్వగృహంలో మాజీ మంత్రి వర్యులు గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యులు గల్లా అరుణ కుమారిని దుశ్శాలువతో, గజమాలతో సత్కరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వివిధ గుడులనుంచి వచ్చిన వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. కుటుంబ సభ్యులు, గల్లా అభిమానులు, బడి సుధా యాదవ్, రాజగోపాల్ ,పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల బందమ్మ, పూతలపట్టు తెలుగుదేశం ఇంచార్జ్ మురళి, గంగాధర్ నెల్లూరు చిట్టిబాబు వేలాదిగా పాల్గొన్నారని అమరారాజా గ్రూప్స ఓ ప్రకటనలో పేర్కొంది.

మంత్రి పెద్దిరెడ్డిది రూ.35 వేల కోట్ల కుంభకోణం

కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలి
హోంమంత్రి అమిత్‌షాకు రామచంద్రయాదవ్ ఫిర్యాదు

ప్రజాశక్తి - పుంగనూరు

మంత్రి పెద్దిరెడ్డి నాలుగేళ్లలో భారీగా అక్రమార్జన చేశారని, ఈడీ, సీబీఐతో సమగ్ర దర్యాప్తు చేయించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను బోడే రామచంద్రయాదవ్ కోరారు. అవినీతిని కక్కించి, పేదలకు పంచడమే భారత చైతన్య యువజన పార్టీ లక్ష్యమని అన్నారు. సూట్‌కేసు కంపెనీలు, భూకబ్జాలు, బినామీపేరిట ఆస్తులు కొట్టేయడం, ప్రాజెక్టుల కమీషన్లు, ఖాతాలను తారుమారు చేయడం, లిక్కర్‌స్కామ్‌లు ఇలా అనేక ఆర్థిక నేరాల్లో మంత్రి పెద్దిరెడ్డి ఆరితేరిపోయారన్నారు. కేంద్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థలతో సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసి ఫిర్యాదు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బంధువులు, కుటుంబసభ్యులు మొత్తం 17 మంది డైరెక్టర్ల పేరిట 61 కంపెనీలు ఉన్నాయన్నారు. ఇవన్నీ మరో 50 కంపెనీలతో లింక్ అయ్యాయన్నారు. వీటిద్వారా 35వేల కోట్ల మేర దోచుకున్నారని విమర్శించారు. 2019 మార్చి నాటికి 11 కోట్ల లావాదేవీలున్న ఓ కంపెనీ 2022,

మార్చి నాటికి 769 కోట్లు లావాదేవీలకు ఎలా చేరిందన్నారు. ఈ కంపెనీలకు సంబంధించి కోర్టు ధిక్కారం, చెక్‌బౌన్స్‌లతో సహా మొత్తం 165 కోర్టు కేసులు ఉన్నాయన్నారు. పైన పేర్కొన్న మార్గాలే కాకుండా ఎర్రచందనం స్మగ్లింగ్, లిక్కర్ స్కామ్‌లు, అక్రమ మార్గాల్లో కాంట్రాక్టులు పొందడం, నిబంధనలు పాటించకపోవడం, ఖనిజ సంపదను అక్రమంగా దోచుకోవడం ద్వారా వేలాది కోట్లు కొల్లగొట్టారన్నారు. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి అతన్ని అనర్హుడిగా ప్రకటించేలా న్యాయ పోరాటం చేస్తామన్నారు.

చంద్రబాబుది 'ఏడుపు యాత్ర' : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబుది ఏడుపుయాత్రని, కుప్పంలో చర్చకు తమ పార్టీ సిద్ధమని రాష్ట్ర అటవీ ఇంధన, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. 14 ఏళ్లు సింగా ఉండి సొంత నియోజకవర్గానికి నీరు ఇవ్వలేకపోయిన అసమర్థుడు చంద్రబాబని ఎద్దేవా చేశారు. తిరుపతి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు రాయలసీం కోసం అంటూ చేసేది 'ఏపుడు యాత్ర' మాత్రమేనన్నారు. చంద్రబాబు ఏం చేశాడరో, వైఎస్ జగన్ ఏం చేశారో కుప్పంలోనే చర్చిద్దామని ఆహ్వానించారు. గండికోట ద్వారా పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లికి నీరు అందించేందుకు వైఎస్ జగన్ ఆవులపల్లి, నేతిగుంట్లపల్లి, ముదివేడు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే సుప్రీంకోర్టుకు వెళ్లి చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. కుప్పం బ్రాంచి కెనాల్‌నూ కమీషన్ల కక్కుర్తితో పూర్తి చేయలేదని విమర్శించారు. 200 కోట్ల అంచనా వ్యయాన్ని 440 కోట్లకు పెంచి సిఎం రమేష్‌కు పనులు కట్టబెట్టింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. సిఎం రమేష్ ఇపుడు బిజెపిలో ఉన్నారన్నారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు 1995 నుంచి 2004 వరకూ చంద్రబాబు ఖర్చు చేసింది అక్షరాలా 17.52 కోట్లు మాత్రమేనని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 4,283.08 కోట్లు ఖర్చు చేశారన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపల్ కార్యాలయాలను సిబ్బంది ముట్టడించారు. వెంకటగిరిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్‌చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నాలుగేళ్లయినా పర్మినెంట్ చేయకుండా హామీని తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేసేంత వరకూ పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు ఏడో తేదీ లోపల ప్రభుత్వం దిగివచ్చి పరిష్కరించాలని, లేనిచో ఏడో తేదీ కలెక్టరేట్ ముట్టడి, 17న చలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. పర్మినెంట్ చేసి కార్మికులకు మిత్రులుగా ఉంటారో, నిర్లక్ష్యంగా ఉండి శత్రువులుగా మిగులుతారో తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ఐలా భాస్కర్, చల్లా సుబ్బరాయులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డీపల్లి చంగయ్య మున్సిపల్ యూనియన్ నాయకులు సుబ్బయ్య, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, లక్ష్మమ్మ ,సుబ్బరత్నమ్మ, ఆదిలక్ష్మి, ఏ ప్రసాద్, పి మణి, మోహన్ , ఆర్ మణి ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలను ముట్టడించిన సిబ్బంది

సూళ్లూరుపేటలో...

సూళ్లూరుపేటలో... మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కనీస వేతనంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కె.సాంబశివయ్య, బి.పద్మనాభయ్య, సిఐటియు అధ్యక్షులు డి.రమణయ్య, మున్సిపల్ కార్మిక నాయకులు రామయ్య, పళణి, రమణయ్య, వెంకటరత్నం, శ్రీదేవి, చెంగమ్మ, వెంకటలక్ష్మి, చిన్నయ్య, చెంగయ్య, శీనయ్య పాల్గొన్నారు.

గూడూరులో.. మున్సిపల్ కార్యాలయం తలుపులు తీయకుండా గేట్లు వేసి ఆందోళనకు దిగారు. సిపిఎం కార్యదర్శి జోగిశివకుమార్ మాట్లాడుతూ ఒప్పంద కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు 18,500 వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గోపీనాధ్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్, పెంచల్ ప్రసాద్, మురళి, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య, రాగయ్య, పెంచలమ్మ, ప్రభావతి, సంపూర్ణమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.

నాయుడుపేటలో... సిఐటియు కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయాన్ని ముట్టడించారు. అక్కడే వంటావార్పు చేసి సామూహికంగా భోజనం చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి జగన్మోహన్‌రెడ్డి నమ్మకద్రోహం చేశారన్నారు. సిఐటియు మండల కార్యదర్శి శివకవి ముకుంద, యూనియన్ నాయకులు నెలవల హరి , చెంగయ్య, రహేలమ్మ, మహా లక్ష్మమ్మ, రామచంద్రయ్య, వెంకటరత్నం, మధు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో...

వెంకటగిరిలో..

నాయుడుపేటలో..

వైసిపి నాయకుల తీరు అమానుషం : సిఐటియు

తిరుపతి టౌన్ : భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన పార్టీల నేతలపై వైసిపి నాయకులు వ్యవహరించిన తీరు అమానుషమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో ఖండించారు. యూనివర్సిటీలో మాస్టర్‌ప్లాన్ రోడ్లను వ్యతిరేకించారన్న పేరుతో ప్రతిపక్ష నేత శవయాత్ర జరిపి, దిష్టిబొమ్మలను దహనం చేసిన తీరు వైసిపి బాధ్యతారాహిత్యానికి పరాకాష్టని అభివర్ణించారు. భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయిన సందర్భంలో అఖిలపక్షం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలే తప్ప రెచ్చగొట్టే పద్ధతిలో శవయాత్రలు చేయడం క్షమించరాదన్నారు.

జేసీ సమక్షంలో భూవివాదం పరిష్కారం

ఏర్పేడు : దీర్ఘకాలికంగా చింతలపాలెం దళితవాడ, మరాఠీపురం గ్రామాల మధ్య నెలకొన్న భూవివాదానికి జేసీ సమక్షంలో రాజీ కుదిరింది. ఇరు గ్రూపులు ఒప్పంద పత్రంపై సంతకాలు చేసుకుని వివాదానికి స్వస్తి పలికారు. అగ్రిమెంట్ వివరాల మేరకు ఏర్పేడు మండలం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లను అదే గ్రామానికి చెందిన డబ్బా పరశునాథ్ మధ్యవర్తిగా స్వయంగా 50 రూపాయల స్టాంపు పత్రంపై రాసి ఇచ్చారు. ఈ ప్రకారం ఆయా భూములలో చింతలపాలెం దళితవాడ గ్రామస్తులు సాగు చేసుకునేందుకు వీలు కుదిరింది. భూవివాదం సమసిపోవడంతో చింతలపాలెం దళితవాడ గ్రామస్తులు, మరాఠీపురం గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

కడప ఉక్కు సాధనకు కలిసిరండి

విభజన చట్టం హామీలు నెరవేర్చాలని సిపిఎం నిరసన

తిరుపతిలో...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, శ్రీకాళహస్తి

కడప ఉక్కు పరిశ్రమ పట్ల బిజెపి ద్రోహాన్ని వ్యతిరేకించాలని, పరిశ్రమ సాధించలేని వైసిపి, టిడిపి, జనసేన రాజకీయాలను నిరసించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపించడం సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా నిస్సిగ్గుగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వి.నాగరాజు, సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ప్రకటించారని విమర్శించారు. ప్రత్యేక హోదాతో పాటు, విభజన హామీలను అమలు చేస్తామని బిజెపి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. విభజన హామీ చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ, అనంతపురంలో కేంద్రీయ విశ్వ విద్యాలయం, భెల్ వంటి పరిశ్రమలు, టెక్స్టైల్ పార్కు,కర్నూలులో 400 కోట్లతో ఐఐటి, రైల్వేకోచ్ తయారీ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరు -చెన్నయ్ - విశాఖపట్నం పారిశ్రామిక కారిడార్‌లను పదేళ్లలో పూర్తి చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయినా ఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంకై పోటీనపడుతున్న వైసిపి, టిడిపిలు ఉక్కు పరిశ్రమను సాధించడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. తమ పార్టీకి 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్రం మెడలు వంచుతామన్న జగన్ కేంద్ర ముందు సాగిలపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జయచంద్ర, సాయిలక్ష్మి, ఆర్.వెంకటేష్, హరినాథ్, ఒ.వెంకటరమణ, హేమలత, కె.వేణుగోపాల్, మునిరాజా, పి.బుజ్జి, చిన్నా, నరేంద్ర, రాజు, రమణ యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఎం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాయలసీమకు బిజెపి తీరనిద్రోహం చేసిందన్నారు. బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు అంటకాడుతున్నాయన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, నాగరాజు, కుమార్, వేలివేంద్రం, రాజా, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

దివ్యానుభూతి కల్పించేలా మ్యూజియం అభివృద్ధి : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల ఎస్వీ మ్యూజియంలోకి అడుగుపెట్టే భక్తులకు సాక్షాత్తు తాము శ్రీవారి ఆలయంలో ఉన్నామనే ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా మ్యూజియం పనులు పూర్తి చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి కోరారు. టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం ఆయన టిసిఎస్, మ్యాప్ సంస్థల అధికారులు, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మ్యూజియం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. మ్యూజియంలోని ఒకటో జోన్‌లో ఆలయ అనుభూతి కల్పించే పనులు, రెండో జోన్‌లో అన్నమయ్య గ్యాలరీ, ధ్యానమందిరం, స్వామివారి ఆభరణాలు, నాణేలు, పురాతన వస్తువులు హోలోగ్రామ్ టెక్నాలజీతో ప్రదర్శించే ఏర్పాటు చేయాలన్నారు. ఆభరణాల 3డి ఇమేజింగ్ ద్వారా భక్తులు తాము స్వామివారి నిజమైన ఆభరణాలు చూస్తున్నామనే అనుభూతి కల్పించాలని చెప్పారు. మూడో జోన్‌లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కళ్లకు కట్టినట్టు కనిపించేలా అందరూ సమష్టి కృషి చేయాలని సూచించారు. వేద వర్సిటీ విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, శ్రీవారి ఆలయ అర్చకులు రామకష్ణ దీక్షితులు, మ్యూజియం నిపుణులు ప్రొఫెసర్ కులకర్ణి, శివనాగిరెడ్డి, ఎవిఎస్.రెడ్డి, మ్యూజియం ఆర్కిటెక్ట్ శరత్ పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో మహిళా వర్సిటీకి ఉన్నత ర్యాంక్

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఐఆర్ఎఫ్ 2023 ర్యాంకింగ్‌లో నేషనల్ బోర్డ్ ఆఫ్ అప్లికేషన్ ద్వారా ఎన్ఐఆర్ఎఫ్ సర్టిఫికెట్‌లో 60వ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.భారతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని బోధన బోధనేతర సిబ్బంది నాక్ కమిటీ పర్యటనలో భాగంగా విస్తతమైన పరిశోధనలు, బోధన, ఎన్ ఈ పి 2020 పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టి విజయవంతంగా అభివద్ధి పథంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఐఆర్ఎఫ్ 2023 భారతదేశ ర్యాంకింగ్స్‌లో పాల్గొంది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కేటగిరీలో 151-200 ర్యాంక్ బ్యాండ్ నిలుపుకొని ఫార్మసీ విభాగంలో 60వ ర్యాంక్ సాధించిందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి తెలిపారు. ఎస్పీఎంవీవీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ సమక్షంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి యూనివర్సిటీ ర్యాంకింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వెంకటకష్ణకు సర్టిఫికెట్ అందజేశారు. విశ్వవిద్యాలయం ర్యాంకింగ్‌ను మెరుగుపరచడంలో కషి చేసినందుకు వర్సిటీ ర్యాంకింగ్, సిబ్బంది, విద్యార్థుల బందాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి అభినందించారు.

పేరు : కమటం లీనా సాయి , తిరుపతి- మొదటి అడ్మిషన్

పేరు : లంకల్వాడే కేటకి కైలాస్, మహారాష్ట్ర - రెండవ అడ్మిషన్

స్విమ్స్ ఎంబిబిఎస్ కోర్సులో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి -శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యంబిబిఎస్ కోర్సులో 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నీట్ ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటా లో) ర్యాంకులను సాధించిన విద్యార్థులు స్విమ్స్- శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారు. తిరుపతి కి చెందిన విద్యార్థిని కమటం లీనా సాయి జాతీయ స్థాయిలో 15063 ర్యాంకు సాధించి మొదటి అడ్మిషన్ పొందారు. అలాగే మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన విద్యార్థిని లంకల్వాడే కేటకి కైలాస్ 102639ర్యాంక్ సాధించి రెండవ అడ్మిసన్ పొందారు. టీటీడీ జేఈవో, స్విమ్స్ సంచాలకులు సదాభార్గవి మొదటి, రెండో అడ్మిషన్స్ ఆర్డర్ పత్రాలను విద్యార్థిని లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శరణ్ బి.సింగ్, డిప్యూటీ డైరెక్టర్ డి.వి దిలీప్ కుమార్, కొబాకు భూపాల్ పాల్గొన్నారు.

చంద్రయాన్- 3 చంద్రుని దిశగా ప్రయాణం



ప్రజాశక్తి-సూళ్లూరుపేట చంద్రయాన్-3 భూమి చుట్టూ తిరిగి చంద్రుని దిశగా ప్రయాణం ప్రారంభించింది. ఇస్రో జూలై 14 వ తేదీ ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రస్తుతం భూమి చుట్టూ తిరిగే ప్రక్రియను పూర్తి చేసుకొని మంగళవారం భారత కాలమానం ప్రకారం తెల్లవాజామున 00:15 నిమిషాలకు భూమి చుట్టూ ఐదవ రౌండులు పూర్తి చేసుకుని చంద్రుని వైపు ప్రయాణం ప్రారంభించింది. భూమి చుట్టూ తిరిగే చివరి రౌండును జూలై 31 వ తేదీ రాత్రి 12 గంటలకు పూర్తి చేసుకొని తదుపరి చంద్రుని వైపుకు వెళ్లే ప్రయాణాన్ని మొదలు పెట్టింది. భూమి చుట్టూ తిరిగే చంద్రయాన్-3 చివరి రౌండ్ భూమికి దగ్గరగా 236 కిలోమీటర్లు భూమికి దూరపు కక్ష 127609 కిలోమీటర్లు తిరిగిన అనంతరం చంద్రుని కక్ష వైపుగా ప్రయాణం మొదలు పెట్టడం జరిగింది.ఈ నెల 5 వ తేది చంద్రునికి సమీపంలోని లూనార్ కక్షకు చేరుకుంటుంది.

పల్లమాల విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి -బుచ్చి నాయుడు కండ్రిగ పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తి బాలుర ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీల్లో పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కె.లీలాకుమార్ పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచినందుకు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ చేతుల మీదుగా పతకం, సర్టిఫికేట్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారి బాలయ్య. పల్లమాల పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు కె.గోపీకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయ బందం అభినందించారు.

మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలి: డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం మాతశిశు మరణాలు జరగకుండా చూడాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీహరి సూచించారు. స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ యు. శ్రీహరి జులై నెలలో జరిగిన మాత మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులు, వైద్యులు, ఏ ఎన్ ఎమ్, ఆశ కార్యకర్తలు సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మాత మరణాలు జరగకుండా చూడాలని, ఒకవేళ జరిగినట్లైయితే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రసవ సమయం లో ఎటువంటి చిన్న పొరబాటు కు తావు లేకుండా నియమావళి మేరకు వైద్య పరీక్షలు జరిపి, తల్లి బిడ్డల క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష లో డాక్టర్ అరుణాసులోచనదేవి, డీపీఎంవో డాక్టర్ శ్రీనివాసరావు, డీ ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ రాధ, ఎండీఆర్ నోడల్ అధికారి భువనేశ్వరి పాల్గొన్నారు.

స్వపక్షమే ప్రతిపక్షంగా...

సర్వసభ్య సమావేశంలో అధికారులపై మండిపాటు

ప్రజాశక్తి-వెంకటగిరి

అధికార పక్ష నాయకులే ప్రతిపక్షంగా వ్యవహరించడంతో అధికారులకు దిక్కుతోచని స్థితి. మంగళవారం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి తనూజారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. అధికార పార్టీలో గెలిచిన సర్పంచులు, ఎంపిటిసిలు ప్రతిపక్ష పార్టీ నాయకుల్లా వ్యవహరించడం గమనార్హం. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనులు చేశామని చెబుతారని, అధికారులు చేయలేదని చెబుతారని, పొంతనలేని మాటలేంటని అధికారులతో వాదోపవాదాలకు దిగారు. నిధులు సక్రమంగా వినియోగించలేదని చెబుతున్నారని, అయితే కారణాలను అధికారులు తెలపడం లేదన్నారు. గ్రామ పంచాయతీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాల్లో సర్పంచులకు విలువ లేకుండా పోయిందని సర్పంచుల గౌరవ అధ్యక్షులు మస్తాన్ ఆవేదన వ్యక్తం

వెంకటగిరి సర్వసభ్య సమావేశంలో రచ్చరచ్చ

చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా లేదని వైస్ ఎంపిపి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించని పక్షంలో అధికారులు సర్వసభ్య సమావేశాలకు రావద్దని అన్నారు. జగనన్న సొంతింటి కల పనులు జరగం లేదన్నారు. వైసిపిలో కష్టపడి సర్పంచిగా గెలిచినా కనీస మర్యాద లేదని కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం నుంచి పంచాయతీలకు విచ్చిన నిధుల్లో మూడోవంతు కరెంట్ బిల్లులు, జగనన్న సురక్ష కార్యక్రమం బిల్లులని లాగేసుకుంటున్నారన్నారు. మూడేళ్లుగా చేసిన పనులకు బిల్లులు ఎలా ఇవ్వాలని సర్పంచులు మండిపడ్డారు. ఎంపిపి తనూజారెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల ద్వారా మండల ప్రజాపరిషత్ కార్యాలయాల నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని, ఈ భవనాన్ని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భవనంగా నామకరణం చేశామన్నారు.

ఆశా కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: ఆశా కార్యకర్తలు చిత్తశద్ధితో గ్రామాల్లో విధులు నిర్వహించాలని వైద్యాధికారి చైతన్య సూచించారు. మంగళవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సమావేశంలో సీహెచ్‌వో సంపూర్ణమ్మ, పీహెచ్‌ఎన్ పద్మావతి, హెల్త్ విజిటర్ మైథిలి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, వెంకటయ్య, ఏఎన్ఎమ్స్ వెంకమ్మ, డోరతి, వజ్రమ్మ, సౌజన్య సచివాలయ ఏఎన్ఎం శ్రావణి, అమరావతి, రమణమ్మ, హారతి, మల్లీశ్వరి, సురేఖ పాల్గొన్నారు.

పాశం సునీల్ కుమార్‌ను కలిసిన సుష్మారెడ్డి

ప్రజాశక్తి-కోట: గూడూరు నియోజకవర్గం టీడీపీ మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్‌కు మళ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు కావడంతో కోట మండలం తిన్నెలపూడి పంచాయతి కి చెందిన తిరుపతి పార్లమెంటరీ టీడీపీ పార్టీ మహిళా విభాగ అధికార ప్రతినిధి గండవరం సుష్మారెడ్డి మంగళవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

రైల్వేగేటు దాటేందుకు దారి కల్పించాలని వినతి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గేట్ పుత్తూరులో ప్రజలు గేటు దాటేందుకు నడకదారిని ఏర్పాటు చేయాలని.. 70 సంవత్సరాలుగా వాడు కుంటున్న దారిని మూసివేయడంతో పలుమార్లు మంత్రి రోజమ్మ, రైల్వే జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు.ే గేట్ పుత్తూరు ప్రజల కోసం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీఎం మాహీన్ ఢిల్లీకి వెళ్లి ఎంపీ గురుమూర్తిని కలిసి రోజమ్మ ఆదేశాల మేరకు వినతిపత్రం అందించారు. పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ముండ్లపూడిలో వైద్యసేవలు

ప్రజాశక్తి-తిరుచానూరు: ముండ్లపూడి పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సూచనల మేరకు తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. సర్పంచ్ సురేష్‌రెడ్డి (సూరి), ఎంపీటీసీ వాసిరెడ్డి, ఉప సర్పంచ్ కుప్పిరెడ్డి, ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, వీఆర్వో రమేష్‌బాబు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి -గూడూరు: గూడూరు పట్టణంలోని గమలపాలెంలోమై ఫ్రెండ్స్ అసోసియేషన్, మెప్మా మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో రోటరీ క్లబ్ గూడూర్ వెస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం భోజనం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్, సెక్రటరీ శివప్రసాద్, రొటేరియన్ బలరాంరెడ్డి, వసతిగృహ కేర్ టేకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రధాన గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ అప్రెంటిస్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా అప్రెంటీస్ విద్యార్థులకు సర్టిఫికెట్లను విసి ఆచార్య కె. రాజారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపకుల వయోపరిమితి పెంపుపై హర్షం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకుల వయోపరిమితి 62 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచడంపై పట్ల వర్సిటీ అధ్యాపకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వర్సిటీ ఉపకులపతి చాంబర్లో ఆచార్య డి. భారతికి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు భవిష్యత్తుకి గ్యారంటీ-మహాశక్తి కార్యక్రమాన్ని అప్పలాయగుంటలో నిర్వహించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేపట్టారు. చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మండల పార్టీ అధ్యక్షులు జానా వెంకటయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి హేమావతి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, మహిళా ప్రధాన కార్యదర్శి నాగరత్న, మండల తెలుగు మహిళా మండల అధ్యక్షురాళ్లగుణ భూషణమ్మ, ధనలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

రాజుయోగా ఆశ్రమంలో పూజలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: ఎగువ గొల్లపల్లి గ్రామంలోని అచల పరిపూర్ణ రాజుయోగా ఆశ్రమంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ధర్మయ్య యాదవ్, రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఓజిలి: రాజుపాలెం గ్రామానికి చెందిన బొచ్చు కృష్ణయ్య(54) అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని మృతిచెందాడు. సీఐ సోమయ్య, ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి..

ప్రజాశక్తి -రేణిగుంట: వెదుళ్లచెరువు గ్రామంలోని టీడీపీ సీనియర్ నాయకులు చెంగయ్య మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల బందమ్మ గ్రామానికి చేరుకుని నివాళులు అర్పించారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సాధారణ బదిలీలు, హైస్కూల్స్ ప్లస్ పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.మురళీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయు లందరూ బ్యాంకు రుణాలు, ఈఎంఐలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. లేకుంటే ఈ నెల 5న జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

నేటి నుంచి ఏపీపీఎస్సీ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు ఈనెల 2 నుండి 7 వరకు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో పరీక్షల నిర్వహణపై డి ఆర్ ఓ సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్లు, విద్యుత్‌శాఖ ఏఈ గణపతి , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై చంద్రశేఖర్, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ కంట్రోలర్ డి. ఆర్.నాయుడు, డాక్టర్ ఉదయశ్రీ, డిటి చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ప్రభుత్వ మైనారిటీ బాలికలవసతి గృహానికి నవ భారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో విద్యుత్ పరికరాలు పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శి రహమతుల్లా షరీఫ్ ఎలక్ట్రిక్ పరికరాలను అందించారు.

టీడీపీ అధికారంలోకి రావాలి

ప్రజాశక్తి- రేణిగుంట: వెంకటాపురం పంచాయతీలో మంగళశారం శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారం రావాలని.. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితిని వివరించారు. పంచాయతీలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు. ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

పారా మెడికల్ కోర్సులతో ఉపాధి అవకాశాలు

అను కళాశాల డైరెక్టర్ మురళీమోహన్ యాదవ్



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని అను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ కాలేజీలో వివిధ విభాగాలలో పారామెడికల్ కోర్సులు ఉన్నాయని.. ఈకోర్సులతో విద్యార్థు లకు సత్వరమే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ కళాశాల ఛైర్మన్, డైరెక్టర్ డాక్టర్ మురళీమోహన్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాటా డుతూ 2005 సంవత్సరంలో తిరుపతిలో పారా మెడికల్ అను పారా మెడికల్ సైన్స్ కళాశాలను స్థాపించడం జరిగిందని, దీంతో ఎంతో మంది నిరుద్యోగులైన వేలాది మంది నిరుద్యోగులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, డిఎంఎల్ టి, డిఆర్జిఎ, డిఓఎ, డిఏఎన్, ఎస్డిసిటి, ఆర్ సిటి కోర్సులు ఇచ్చి ఎంతోమంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అతి తక్కువ సమయంలో పూర్తి చేసి ఉపాధి అందించే కోర్సులు ఏవైనా ఉన్నాయంటే పారామెడికల్ కోర్స్‌లేనని వెల్లడించారు. రెండు సంవత్సరాల కాలవ్యవధిలో డిప్లమా కోర్సులు చేయడంతో విద్యార్థులకు పారామెడికల్ రంగంలో ఎంతో పరిజ్ఞానం ఏర్పడి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్, మెడికల్ షాపులలో ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. పారా మెడికల్ కోర్స్ లో చేరిన ప్రతి విద్యార్థికి 100 శాతం అవకాశాలు చూపుతామని తెలిపారు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశాలలో కూడా చదువుకునేందుకు ఇదొక సువర్ణ అవకాశంగా వెల్లడించారు. పారామెడికల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు గవర్నమెంట్ హాస్పిటల్ లో, ల్యాబ్స్ లలో, ప్రైవేట్ ల్యాబ్ లలో, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్లోనూ, ఎమర్జెన్సీ వైద్యరంగంలోనూ, వైద్య కేంద్రాలలోనూ, ప్రైవేట్ ల్యాబ్ లలో, రక్త కేంద్రాలలో, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో, మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ కంపెనీలలో, స్కానింగ్ సెంటర్స్‌లలో ఇతర వైద్య రంగానికి సంబంధించిన సంస్థలలో ఉద్యోగాలు పొందేందుకు అత్యధికంగా అవ కాశం ఉందన్నారు. తమ అను పారామెడికల్ కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్, డిప్లమా ఇన్ డయాలసిస్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్, డిప్లమా ఇన్ ఆప్తమాటిక్ అసిస్టెంట్, డిప్లమా ఇన్ ఈసీజీ టెక్నీషియన్, డిప్లమా ఇన్ రేడియో గ్రాఫిక్ టెక్నీషియన్, డిప్లమో ఇన్ కార్డియాలజీ టెక్నీషియన్, డిప్లమా ఇన్ కేథలాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ పర్ఫ్యూషన్ అసిస్టెంట్, డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ మెడికల్ స్టెరిలైజేషన్ మేనేజ్మెంట్ ఆపరేషన్ తెరఫీ వంటి కోర్సులతో కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాలలో అత్యంత అనుభవం కలిగిన ఉన్నతమైన డిగ్రీలు కలిగిన డాక్టరేట్ల కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో తరగతి గది లలో పారా మెడికల్ కోర్సులను విద్యను అంది స్తున్నామన్నారు. ఈ కోర్సు విద్యార్థులు చేయడం ద్వారా 100 శాతం జాబ్ గ్యారంటీ ఇస్తున్నామని, బెంగళూరు, చెన్నై, స్థానికంగా ఉన్నటువంటి తిరుపతిలోని వివిధ వైద్య రంగానికి చెందిన సంస్థలతో ఏటా క్యాంపస్ ఇంట ర్వ్యూలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ప్రతి విద్యార్థి కచ్చితంగా సెలెక్ట్ అయ్యే నైపుణ్యాలను, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను, సబ్జెక్టును పూర్తిగా నేర్పించడం జరుగుతుందన్నారు. తిరుపతిలో పారా మెడికల్ కోర్స్ రంగంలో అతి తక్కువ కోర్సు ఫీజుతో నిరుపేద విద్యార్థులకు అన్ని రకాలైన సౌకర్యవంతంగా హాస్టల్ గదులతో పాటు కళాశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తున్న ఏకైక సంస్థ అను పారామెడికల్ కళాశాల అని అన్నారు. ఇతర వివరాలకు 0877- 2239569, చరవాణి సంఖ్య : 9849068755, 7416478392, 7416478395 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కువైట్‌కు విమానం నడపండి : ఎంపి

తిరుపతి టౌన్ : తిరుపతి- కువైట్ మధ్య విమానం నడపాలని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అలోక్‌సింగ్‌ను తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కోరారు. శ్రీవారి పుష్పప్రసాదంతో తయారు చేసిన జ్ఞాపికను అందజేశారు. అంతర్జా తీయ విమానాలు నడపాలని అభ్యర్థించారు.

ఆధునికీకరణ దిశగా అహోబిల దేవాలయ పరిపాలన

తిరుపతి సిటీ : అహోబిల మఠం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధునిక సాంకేతికత దిశగా అడుగులు వేస్తున్నది. ఏటా లక్షల్లో విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలు అందించడం కోసం, ఆలయ పరిసరాల శుభ్రత, భక్తుల భద్రత కోసం ,ఆలయ పరిపాలనలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికుల వారు నిర్ణయించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయ పరిపాలనం కోసం అహోబిల మఠం ప్రణాళికలను వివరించారు.

గజవాహనంపై పద్మావతి అమ్మవారి విహారం

ప్రజాశక్తి తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు మంగళవారం సాయంత్రం గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఏఈవో రమేష్, ఏవీఎస్వో శైలేంద్రబాబు, మధుసూదన్, ఆగమ సలహాదారు శ్రీనివాసాచా ర్యులు, వీఐ రామ్మోహన్, జమేదారు ధనంజయుడు, ప్రసాద్, అశోక్, గణేష్, సూభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కార్ఫ్ డే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఆర్పీబీస్ పాఠశాలలో మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కార్ఫ్ డే ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరికి స్కార్ఫ్ ను ధరింపజేశారు. అనంతరం ప్రధానోపా ధ్యాయురాలు రాజేశ్వరి స్కార్ఫ్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల గైడ్ కెప్టెన్ సులోచన, జయశ్రీ, స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌శెట్టికి పరామర్శ

ప్రజాశక్తి-నాయుడుపేట: నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనుమర్లపూడి సురేష్ శెట్టిని మంగళవారం నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట టిఎంఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన వేగవంతం

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు మండలంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా పరిశీలన వేగవంతం చేస్తామని తహశీల్దార్ షేక్ జరీనా తెలిపారు. మంగళ వారం సత్యవేడు రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల జాబితా పరిశీలనపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ జాబితా పరిశీలన సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

ఎస్వీ విశ్వవిద్యాలయాన్ని పరిరక్షించుకుందాం..!

ప్రజాశక్తి-క్యాంపస్: యూనివర్సిటీలో నిర్మించతలపెట్టిన మాస్టర్ ప్లాన్ మూడు రోడ్ల ప్రతిపాదనకు వ్యతిరేకంగా మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిపాలన భవనం ముట్టడించింది. విభాగ్ కన్వీనర్ పూజారి రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నుంచి "జూ పార్క్" రోడ్డును కలుపుతూ నగరపాలక సంస్థ అధికారులు 100, 80 అడుగుల రోడ్ల ప్రతిపాదనలపై పోలీసు, ఎస్వీ యూనివర్సిటీ, టీటీడీ ఉన్నతాధికారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి సాధ్యసాధ్యాలు పరిశీలించి విద్యార్థుల భద్రతను దష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగ్ సంఘటన కార్యదర్శి విశ్వనాథ్, నగర కార్యదర్శి పవన్, జితేంద్ర, సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పర్యావరణాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, పరిశోధకులు, మేధావుల అధ్వర్యంలో స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏడీ బిల్డింగ్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయ కులు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను తీవ్రంగా వ్యతిరేకించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను వేయ డంతో యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రశాంతత దెబ్బతిం టుందని, పచ్చని చెట్లు నాశనం అవుతాయని, యూనివర్సిటీ కలుషిత వాతావరణం అవుతుందని.. ప్రత్యేకమైన భవనాల ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని వాపోయారు. విశ్వవి ద్యాలయం విద్యార్థుల కోసం ఇందులో విద్యార్థుల మౌలిక వసతుల కోసం రోడ్ల నిర్మాణం ఉండాలే తప్ప ప్రజా అవసరాల కోసం విశ్వవిద్యాలయాన్ని వాడటం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రామకష్ణ నాయుడు , మాధవ్, చిన్న, ఆనంద్ గౌడ్, రామ్మోహన్, కొట్టే హేమంత్, శ్రీకాంత్, మహీంద్రా నాయక్,శివ శంకర్ నాయక్, మహీంద్రా నాయక్ తదితర, విద్యార్థి, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్డును వేయకుండా సహకరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. వర్సిటీలో రోడ్లు వేయడంతో జరిగే నష్టాన్ని, సమస్యలను వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు సుందర్, నవీన్, శివ, సాయి పాల్గొన్నారు.

మహిళల ఫ్రెండ్ 'దిశ యాప్' : ఎస్‌పి

తిరుపతి సిటీ : మహిళలకు దిశ యాప్ ఒక ప్రాణ స్నేహితుడు అని, నిత్యం తోడుగా అండగా నిలుస్తూ రక్షణ కల్పిస్తుందని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సిటీలోని మోపరపల్లి కి చెందిన బాలిక సోమవారం సాయంత్రం నీళ్ల కోసం బావి దగ్గరకు వెళ్ళిందని. అదే గ్రామానికి చెందిన రాకేష్ ఒంటరిగా వెళు న్న బాలికపై అఘాయిత్యానికి పాల్పడ బోయాడని, రాకేష్ భారి నుండి తప్పించుకున్న బాలిక తండ్రికి చెప్పగా దిశకు కాల్ చేసి ఫిర్యాదు చేశాడన్నారు. నిముషాల వ్యవధిలో మోపరపల్లి లో ఉన్న బాలిక ఇంటికి దిశ పోలీసులు చేరుకున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన రాకేష్ పై పోస్కో చట్టం, 354డి సెక్షన్ కింద కేసు నమోదు చేసి, అజ్ఞాతంలో ఉన్న రాకేష్ ఆచూకీ కోసం శ్రీ సిటీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తు న్నారు. నిమిషాల వ్యవధిలోనే బాధిత మైనర్ బాలిక ఇంటికి వెళ్లి ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శ్రీ సిటీ పోలీసులను తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి అభినందించారు.

మిస్టర్ ఇండియా కాంపిటీషన్‌లో 'మణి'కి సిల్వర్‌మెడల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బెంగళూరు కేంద్రంగా మిస్టర్ ఇండియా జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో తిరుపతి నగర పరిధిలోని స్లిమ్ వరల్డ్ వ్యాయామశాలలో శిక్షణ తీసుకున్న మణి జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారని వ్యాయామశాల నిర్వాహకులు తెలిపారు. ఈ బాడీ బిల్డింగ్ పోటీలలో 50-55 కేజీల విభాగంలో దాదాపు 20 మంది పోటీపడగా ద్వితీయ స్థానాన్ని మణి కైవసం చేసుకుని సిల్వర్ మెడల్ ను సాధించారన్నారు. ఇప్పటివరకు చాలామంది స్లిమ్ వరల్డ్ వ్యాయామశాలలో క్రమశిక్షణతో కూడిన శిక్షణను పొంది జాతీయ పోటీలలో ఉత్తమ విజయాలను నమోదు చేసుకున్నారని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

రణధీరపురంలో ముగిసిన మెడికల్ క్యాంపు

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచనలతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన మెడికల్ క్యాంప్ మంగళవారం ముగి సింది. మూడు రోజులు పాటు నిర్వహించిన మెడికల్ క్యాంపులో 2015 మంది స్థానిక ప్రజలు 42 రకాల వైద్య పరీక్షలు చేయిం చుకున్నారని పంచాయతీ ఇన్ చార్జీ పిఎం లక్ష్మీనారాయణ తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం చర్యలు తీసుకోవడం గర్వకారణ మన్నారు. మెడికల్ క్యాంపులో ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి పాల్గొన్నారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, గూడూరు

O.S.NO. 346 / 2021

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గూడూరు బ్రాంచ్ ....వాది

Vs

పూరేటి గోపాలయ్య .....ప్రతివాది టు

పూరేటి గోపాలయ్య, S/o సుబ్బరామయ్య, గిరిజన కాలనీ, వెందోడు గ్రామం, తిరుపతి జిల్లా.

వాది అయిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గూడూరు బ్రాంచ్ వారు బాకీ వసూలు నిమిత్తం పై O.S.NO.346 / 2021 దాఖలా చేసి ఉన్నందున యిందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల 10.08.2023 ఉదయం 10 గం॥ లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని, ఈ కోర్టులో హాజరై వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

వాయిదా :10-08-2023

స్థలం : గూడూరు,

తేదీ: 01.08.2023

ఇట్లు,

డి.వెంకటేశ్వరరావు, B.Com., B.L., వాది తరపు న్యాయవాది, గూడూరు, సెల్ : 9866072082

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, గూడూరు

O.S.NO.88 / 2021

బ్యాంకు ఆఫ్ బరోడా, గూడూరు బ్రాంచ్ ....వాది

Vs

మాతాజీ ఎంటర్‌ప్రెస్స్, ప్రొప్రయిటర్, నగరం దేవసి S/o జివాజి దేవసి .....ప్రతివాది టు

మాతాజీ ఎంటర్‌ప్రెస్స్, ప్రొప్రయిటర్, నగరం దేవసి S/o జివాజి దేవసి షాప్ నెం. 48, ద్రౌపతిదేవి కాంప్లెక్స్, హాస్పిటల్ రోడ్, గూడూరు, తిరుపతి జిల్లా.

వాది అయిన బ్యాంకు ఆఫ్ బరోడా, గూడూరు బ్రాంచ్ బాకీ వసూలు నిమిత్తం పై O.S.NO.88 / 2021 దాఖలా చేసి ఉన్నందున యిందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల 18.08.2023 ఉదయం 10 గం॥ లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని, ఈ కోర్టులో హాజరై వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

వాయిదా :18-08-2023

స్థలం : గూడూరు,

తేదీ: 01.08.2023

ఇట్లు,

డి.వెంకటేశ్వరరావు, B.Com., B.L., వాది తరపు న్యాయవాది, గూడూరు, సెల్ : 9866072082

నూతన వ్యాపార సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని హజరత్ సయ్యద్ హషిం హుస్సేనీ దర్గా షాపింగ్ కాంప్లెక్స్ ను దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కళ్యాణ్ మాట్లాడుతూ దివంగత నాయకులు తన తండ్రి బల్లి దుర్గా ప్రసాద్‌రావుకు ముస్లింలతో చాలా చక్కటి అనుబంధం ఉండేదని.. అప్పట్లో పెద్దలు రియాజ్ అహ్మద్ కోరిక మేరకు షాదీ మంజిల్ నిర్మాణం పనులతో పాటు అనేక మైనారిటీ సమస్యలను పరిష్కరించే వారన్నారు. దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్, సీనియర్ నాయకులు మొహమ్మద్ అన్వర్, షాదీ మంజిల్ అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ గఫుర్, మగ్దూమ్ మొహిద్దీన్, షానవాజ్, ప్రభాకర్, సందాని బాషా, యస్దాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో అవినీతి జరిగితే చర్యలు



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఉపాధిలో అవినీతి జరిగితే చర్యలు తీసుకుంటామని పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మంగళవారం యర్రావారిపాలెంలోని వెలుగు కార్యా లయంలో ఉపాధి హామీ బహిరంగ సభ జరిగింది. 12 పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులపై బహిరంగ సభలో సీఆర్పీలు, డీఆర్పీలు చదివి వినిపించారు. పీడీ మాట్లాడుతూ సంవత్సరం పాటు మండలంలో రూ.12 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనులు యంత్రాలతో చేసినా.. అవినీతి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీడీ పద్మలత, విజిలెన్స్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, అంబుడ్స్‌మెన్ రాసానాయుడు, ఎంపీపీ శివలక్ష్మి, ఏపీవో ఆషారాణి, జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో అమర్నాథ్, ఏపీవో ఆశారని, వైసీపీ నాయకులు చంగల్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం'

తిరుపతి టౌన్ : తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంలో వారు తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డా.తోట చంద్రశేఖర్ కోరిక మేరకు హైదరాబాద్ లో హైటెక్ సిటీ దగ్గర అతిపెద్ద "సౌత్ ఇండియా కాపు కమ్యూనిటీ హబ్ " ఏర్పాటుకు 5 ఎకరాల స్థలం కేటాయిం చడం ఆనందంగా ఉందని ఆర్కాట్ కృష్ణప్రసాద్ తెలిపారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా అర్హత ప్రమాణికంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. మంగళవారం సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీలో గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలకు వివరించారు.

అభివృద్ధిపై విపక్షాల ఆందోళన తగదు

తిరుపతి(మంగళం): తిరుపతి నగరంలో ఎన్నడూ లేని విధంగా మాస్టర్ ప్లాన్ రోడ్లను వేస్తూ ఆధ్యాత్మిక నగరాన్ని అభివద్ధి వైపు నడిపిస్తుంటే ఆ అభివద్ధిని ఓర్వలేక విపక్షాలు ఆందోళన చేయడం తగదని తిరుపతి నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఎస్ కె బాబు అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల డిజైన్లను తయారు చేయించడానికి బెంగళూరు, చెన్నై నగరాల నుండి డిజైనర్లను పిలిపించుకొని ఆ ప్లాన్ ల ద్వారా కమిషన్లు దండుకున్నారే తప్ప చెప్పుకోదగ్గ అభివృద్ధి పని టిడిపి హయాంలో జరగలేదన్నారు.

CHANGE OF NAME

వెంపులూరు దేవమనోహర్ S/o వెంకట రమణయ్య, చిరునామా : గమళ్ళపాళెం, గూడూరు టౌన్, మండలం, తిరుపతి జిల్లా అయినా నేను నా పాతపేరును కొత్తపేరు వెంపులూరు మనోహర్ గా మార్పు చేసుకుంటున్నాను. అఫిడవిట్ తేదీ : 31-07-2023 గమనించగలరు.

IN THE COURT OF THE VII ADDITITONAL DISTRICT JUDGE, GUDUR,

G.O.P. No.21/ 2023

Tirupati Bhagyalakshmi, W/o late. Ramarao Suresh Babu, aged 47 years, Government Employee. d.No. 18-102/2, Gajula Street, Near Sai Babha Temple, Venkatagiri Town and Mandal, Tiruapati District. ..... Petitioner

Vs

Nill ......Respondent

నోటీసు

ఇందుమూలముగా తెలియచేయుట ఏమనగా పైతెలిపిన పిటిషనర్ తన మైనర్ కుమారుడు అయిన Ramarao Deepak Sai కు క్రింద షెడ్యూల్ ఆస్థిలో వున్న 1/4 వ భాగం అమ్ముటకు తనను గార్డియన్ గా నియమించమని పై పిటిషన్ వేసియున్నారు. పై పిటిషన్ తేది. 04-08-2023 న వాయిదా వేసి యున్నారు. కావున ఈ విషయమై ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తే.04-08-2023 దిన ఉ.10.30 ని.పై కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినదని ఇందు మూలముగా యావన్మందికి తెలియ చేయడమైనది.

SCHEDULE OF THE PROPERTY

Tirupati District, Venkatagiri Sub Registration, Venkatagiri Municipality, Kummaragunta Revenue S.No. 179-3 :- House site of an extant of 1728 Sq. feet or 160.49 Sq.meeters or 192 Sq.yards or 24 anakanams;

Bounded by :-

East : Layout road, South : Plot No. 130, West : Plot No. 132, North : Plot No. 128.

ఇట్లు,

P. Bhagyalakshmi, B.A., LLB., Advocate, Gudur.